# కొలొస్సయులకు

## పత్రిక

Telugu Bible Download

www.telugubible.wordpress.com

మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి
మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమై
నవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద
9 ధ్యాన ముంచుకొనుడి.। మరియు మీరు నావలన ఏవి
నేర్చుకొని అంగీకరించితిరో, నాయందున్నట్టుగా
ఏవి వింటిరో ఏవి చూచితిరో, అట్టివాటిని చేయుడి;
అప్పుడు సమాధాన కర్తయగు దేవుడు మీకు తోడై
యుండును.

10 నన్నుగూర్చి మీరిన్నాళ్లకు మరల యోచన చేయ
సాగితిరని ప్రభువునందు మిక్కిలి సంతోషించితిని. ఆ
విషయములో మీరు యోచనచేసియుంటిరి గాని
11 తగిన సమయము దొరకకపోయెను.। నాకు కొదువ
కలిగినందున నేనీలాగు చెప్పుటలేదు; నేనేస్థితిలో
ఉన్నను ఆస్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొని
12 యున్నాను.। దీనస్థితిలో ఉండ నెరుగుదును, సంపన్న
స్థితిలో ఉండ నెరుగుదును; ప్రతివిషయములోను
అన్ని కార్యములలోను కడుపు నిండియుండుటకును
ఆకలిగొనియుండుటకును, సమృద్ధికలిగియుండుట
కును లేమిలో ఉండుటకును నేర్చుకొనియున్నాను.।
13 నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయ
14 గలను.। అయినను నా శ్రమలో మీరు పాలుపుచ్చు
15 కొనినది మంచిపని.। ఫిలిప్పీయులారా, సువార్తను
నేను బోధింప నారంభించి మాసిదోనియలోనుండి
వచ్చినప్పుడు ఇచ్చు విషయములోను పుచ్చుకొను
విషయములోను మీరు తప్ప మరి ఏ సంఘపు
వారును నాతో పాలివారు కాలేదని మీకే తెలియును.।
ఏలయనగా థెస్సలొనీకలోకూడ మీరు మాటిమాటికి 16
నా అవసరము తీర్చుటకు సహాయము చేసితిరి.। నేను 17
యీవిని అపేక్షించి యీలాగు చెప్పుటలేదు గాని మీ
లెక్కకు విస్తారఫలము రావలెనని అపేక్షించి చెప్పు
చున్నాను.। నాకు సమస్తమును సమృద్ధిగా కలిగి 18
యున్నది. మీరు పంపిన వస్తువులు ఎపఫ్రొదితువలన
పుచ్చుకొని యేమియు తక్కువలేక యున్నాను; అవి
మనోహరమైన సువాసనయు, దేవునికి ప్రీతికరమును
ఇష్టమునైన యాగమునై యున్నవి.। కాగా దేవుడు 19
తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో
మీ ప్రతి అవసరమును తీర్చును.। మన తండ్రియైన 20
దేవునికి యుగయుగములకు మహిమ కలుగును గాక.
ఆమేన్.

ప్రతి పరిశుద్ధునికి క్రీస్తుయేసునందు వందనములు 21
చెప్పుడి.। నాతోకూడ ఉన్న సహోదరులందరు మీకు 22
వందనములు చెప్పుచున్నారు. పరిశుద్ధులందరును
ముఖ్యముగా కైసరు ఇంటివారిలో ఉన్న పరిశుద్ధు
లును మీకు వందనములు చెప్పుచున్నారు.

ప్రభువైన యేసుక్రీస్తు కృప మీ ఆత్మతో ఉండును 23
గాక.

---

అపొస్తలుడైన పౌలు

# కొలొస్సయులకు వ్రాసిన పత్రిక

1 కొలొస్సయిలో ఉన్న పరిశుద్ధులకు, అనగా క్రీస్తు[1]
2 నందు విశ్వాసులైన సహోదరులకు.। దేవుని చిత్తము
వలన క్రీస్తుయేసు అపొస్తలుడైన పౌలును సహోదరుడైన
తిమోతియును శుభమనిచెప్పి వ్రాయునది. మన
తండ్రియైన దేవునినుండి కృపయు సమాధానమును
మీకు కలుగును గాక.

3 పరలోకమందు మీకొరకు ఉంచబడిన నిరీక్షణను
4 బట్టి, క్రీస్తుయేసునందు మీకు కలిగియున్న విశ్వాస
మునుగూర్చియు, పరిశుద్ధులందరిమీద మీకున్న
ప్రేమనుగూర్చియు, మేము విని యెల్లప్పుడు మీ
నిమిత్తము ప్రార్థనచేయుచు, మన ప్రభువగు యేసు
క్రీస్తుయొక్క తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు
చెల్లించుచున్నాము.। మీయొద్దకు వచ్చిన సువార్త 5
సత్యమునుగూర్చిన బోధవలన ఆ నిరీక్షణనుగూర్చి
మీరు ఇంతకుముందు వింటిరి.। ఈ సువార్త సర్వ 6
లోకములో ఫలించుచు, వ్యాపించుచున్నట్టుగా మీరు

[1] క్రీస్తు అను శబ్దమునకు అభిషిక్తుడని అర్థము.

దేవుని కృపను గూర్చి విని సత్యముగా గ్రహించిన
నాటనుండి మీలో సయితము ఫలించుచు వ్యాపించు
7 చున్నది.। ఎపఫ్రా అను మా ప్రియుడైన తోడిదాసుని
8 వలన మీరు ఈ సంగతులను నేర్చుకొంటిరి.। అతడు
మా విషయములో[1] నమ్మకమైన క్రీస్తు పరిచారకుడు;
అతడు ఆత్మయందలి మీ ప్రేమను మాకు తెలిపిన
వాడు.

9 అందుచేత ఈ సంగతి వినిననాటనుండి మేమును
12 మీ నిమిత్తము ప్రార్థన చేయుట మానక, మీరు సంపూర్ణ
జ్ఞానమును ఆత్మ సంబంధమైన వివేకముగలవారును,
ఆయన చిత్తమును పూర్ణముగా గ్రహించినవారునై,
ప్రతి సత్కార్యములో సఫలులగుచు, దేవుని విషయ
మైన జ్ఞానమందు అభివృద్ధి పొందుచు, అన్ని విషయ
ములలో ప్రభువును సంతోషపెట్టునట్లు, ఆయనకు
తగినట్టుగా నడుచుకొనవలెననియు, ఆనందముతో
కూడిన పూర్ణమైన ఓర్పును దీర్ఘశాంతమును కనుపర
చునట్లు ఆయన మహిమ శక్తినిబట్టి సంపూర్ణ బలముతో
బలపరచబడవలెననియు, తేజోవాసులైన పరిశుద్ధుల
స్వాస్థ్యములో పాలివారమగుటకు మనలను[2] పాత్రుల
నుగాచేసిన తండ్రికి మీరు కృతజ్ఞతాస్తుతులు చెల్లింప
13 వలెననియు దేవుని బతిమాలుచున్నాము.। ఆయన
మనలను అంధకారసంబంధమైన అధికారములో
నుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమా
14 రునియొక్క[3] రాజ్యనివాసులనుగా చేసెను.। ఆ కుమా
రునియందు మనకు విమోచనము, అనగా పాపక్షమా
15 పణ కలుగుచున్నది.। ఆయన అదృశ్యదేవుని స్వరూ
పియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు.।
16 ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్న
వియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి
సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులై
నను అధికారములైనను, సర్వమును ఆయనయందు
సృజింపబడెను, సర్వమును ఆయనద్వారాను ఆయ
17 నునుబట్టియు సృజింపబడెను.। ఆయన అన్నిటికంటె
ముందుగా ఉన్నవాడు; ఆయనే సమస్తమునకు ఆధార
18 భూతుడు.। సంఘము అను శరీరమునకు ఆయనే
శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు
నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలో
19 నుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను.। ఆయన
20 యందు సర్వసంపూర్ణత నివసింపవలెననియు, ఆయన
సిలువరక్తముచేత సంధిచేసి, ఆయనద్వారా సమస్త
మును, అవి భూలోకమందున్నవైనను పరలోక
మందున్న వైనను, వాటినన్నిటిని ఆయనద్వారా తనతో
సమాధానపరచుకొనవలెననియు తండ్రి అభీష్టమా
యెను.। మరియు గతకాలమందు దేవునికి దూరస్థు 21
లును, మీ దుష్క్రియలవలన మీ మనస్సులో విరోధ
భావముగలవారునై యుండిన మిమ్మునుకూడ। తన 22
సన్నిధిని పరిశుద్ధులుగాను నిర్దోషులుగాను నిరపరాధు
లుగాను నిలువబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన
దేహమందు మరణమువలన ఇప్పుడు మిమ్మును
సమాధానపరచెను.। పునాదిమీద కట్టబడినవారై 23
స్థిరముగా ఉండి, మీరు విన్నట్టియు, ఆకాశముక్రింద
ఉన్న సమస్తసృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ సువార్త
వలన కలుగు నిరీక్షణనుండి తొలగిపోక, విశ్వాసమందు
నిలిచియుండినయెడల ఇది మీకు కలుగును. పౌలను
నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని.

ఇప్పుడు మీకొరకు నేను అనుభవించుచున్న 24
శ్రమలయందు సంతోషించుచు, సంఘము అను
ఆయన శరీరము కొరకు క్రీస్తు పడినపాట్లలో కొదువైన
వాటియందు నా వంతు నా శరీరమందు సంపూర్ణము
చేయుచున్నాను.। దేవుని వాక్యమును, అనగా యుగ 25
ములలోను తరములలోను మరుగు చేయబడియున్న 26
మర్మమును సంపూర్ణముగా ప్రకటించుటకు, మీ నిమి
త్తము నాకు అప్పగింపబడిన దేవుని యేర్పాటు[4] ప్రకా
రము, నేను ఆ సంఘమునకు పరిచారకుడనైతిని.।
అన్యజనులలో ఈ మర్మముయొక్క మహిమైశ్వర్యము 27
ఎట్టిదో అది, అనగా మీ యందున్న క్రీస్తు, మహిమ
నిరీక్షణయై యున్నాడను[5] సంగతిని దేవుడు తన
పరిశుద్ధులకు తెలియపరచగోరి యిప్పుడు ఆ మర్మ
మును వారికి బయలుపరచెను.। ప్రతి మనుష్యుని 28
క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయనయెదుట నిలువ
బెట్టవలెనని, సమస్తవిధములైన జ్ఞానముతో మేము
ప్రతి మనుష్యునికి బుద్ధిచెప్పుచు, ప్రతి మనుష్యునికి
బోధించుచు, ఆయనను ప్రకటించుచున్నాము.। అందు 29
నిమిత్తము నాలో బలముగా, కార్యసిద్ధికలుగజేయు
ఆయన క్రియాశక్తిని బట్టి నేను పోరాడుచు ప్రయాస
పడుచున్నాను.

## 2

మీ కొరకును, లవొదికయ వారి కొరకును, శరీర
రీతిగా నా ముఖము చూడనివారందరికొరకును। నేను 2
ఎంతగా పోరాడుచున్నానో మీరు తెలిసికొనగోరు
చున్నాను. వారు ప్రేమయందు అతుకబడి, సంపూర్ణ
గ్రహింపుయొక్క సకలైశ్వర్యము కలిగినవారై, దేవుని
మర్మమైయున్న క్రీస్తును, స్పష్టముగా తెలిసికొన్న
వారై, తమ హృదయములలో ఆదరణపొందవలెనని
వారందరి కొరకు పోరాడుచున్నాను.। బుద్ధి జ్ఞానముల 3
సర్వ సంపదలు ఆయనయందే గుప్తములైయున్నవి.।
ఎవడైనను చక్కని మాటలచేత మిమ్మును మోసపరచ 4

[1] అనేక ప్రాచీన ప్రతులలో–మీ విషయములో అని పాఠాంతరము. [2] అనేక ప్రాచీన ప్రతులలో–మిమ్మును అని పాఠాంతరము.
[3] మూలభాషలో–తనప్రేమ కుమారుని. [4] మూలభాషలో–గృహనిర్వాహకత్వము. [5] మూలభాషలో–గృహనిర్వాహకత్వము.

5 కుండునట్లు ఈ సంగతిని చెప్పుచున్నాను.। నేను
శరీరవిషయములో దూరముగా ఉన్నను ఆత్మవిషయ
ములో మీతోకూడ ఉండి, మీ యోగ్యమైన ప్రవర్తనను[1]
క్రీస్తునందలి మీ స్థిరవిశ్వాసమును చూచి ఆనందించు
చున్నాను.
6 కావున మీరు ప్రభువైన క్రీస్తుయేసును అంగీ
7 కరించిన విధముగా ఆయనయందు వేరుపారినవారై,
యింటివలె కట్టబడుచు, మీరు నేర్చుకొనిన ప్రకారముగా
విశ్వాసమందు స్థిరపరచబడుచు, కృతజ్ఞతాస్తుతులు
చెల్లించుటయందు విస్తరించుచు, ఆయనయందుండి
నడుచుకొనుడి.
8 ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యా
చారమును, అనగా ఈ లోకసంబంధమైన[2] మూలపాఠ
ములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వ
జ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన
9 ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి.। ఏలయనగా
దేవత్వముయొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తు
10 నందు నివసించుచున్నది;। మరియు ఆయనయందు
మీరును సంపూర్ణులైయున్నారు; ఆయన సమస్త
ప్రధానులకును అధికారులకును శిరస్సై యున్నాడు;।
11 మీరును, క్రీస్తు సున్నతియందు, శరీరేచ్ఛలతో కూడిన
స్వభావమును విసర్జించి ఆయనయందు చేతులతో
12 చేయబడని సున్నతి పొందితిరి.। మీరు బాప్తిస్మమందు
ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతు
లలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట
13 ద్వారా ఆయనతోకూడ లేచితిరి.। మరియు అపరాధ
15 ములవలనను, శరీరమందు సున్నతిపొందక యుండుట
వలనను, మీరు మృతులై యుండగా, దేవుడు వ్రాత
రూపకమైన ఆజ్ఞలవలన మనమీద ఋణముగాను
మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో
సిలువకు కొట్టి, దానిమీది చేవ్రాతను తుడిచివేసి, మనకు
అడ్డములేకుండ దానిని ఎత్తివేసి మన అపరాధముల
నన్నిటిని క్షమించి, ఆయనతోకూడ మిమ్మును జీవింప
చేసెను; ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధు
లనుగాచేసి, సిలువచేత జయోత్సవముతో వారిని పట్టి
తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను.
16 కాబట్టి అన్నపానముల విషయములోనైనను,
పండుగ అమావాస్య విశ్రాంతిదినము అనువాటి
విషయములోనైనను, మీకు తీర్పు తీర్చ నెవనికిని
17 అవకాశమియ్యకుడి.। ఇవి రాబోవువాటి ఛాయయేగాని
18 నిజ స్వరూపము[3] క్రీస్తులో ఉన్నది। అతి వినయాస
19 క్తుడై దేవదూతారాధనయందు ఇచ్ఛకలిగి, తాను
చూచినవాటినిగూర్చి[4] గొప్పగా చెప్పుకొనుచు, తన
శరీరసంబంధమైన మనస్సువలన ఊరక ఉప్పొం
గుచు, శిరస్సును హత్తుకొనని వాడెవడును మీ
బహుమానమును అపహరింపనియ్యకుడి; ఆ శిరస్సు
మూలముగా సర్వశరీరము కీళ్లచేతను నరముల చేతను
పోషింపబడి అతుకబడినదై, దేవునివలన కలుగు
వృద్ధితో అభివృద్ధి పొందుచున్నది.
మీరు క్రీస్తుతోకూడ లోకముయొక్క[5] మూలపాఠ 20
ముల విషయమై మృతిపొందినవారైతే లోకములో 22
బ్రదుకుచున్నట్టుగా మనుష్యుల ఆజ్ఞలను పద్ధతులను
అనుసరించి–చేత పట్టుకొనవద్దు, రుచిచూడవద్దు,
ముట్టవద్దు అను విధులకు మీరు లోబడనేల? అవ
న్నియు వాడుకొనుటచేత నశించిపోవును.। అట్టివి 23
స్వేచ్ఛారాధన విషయములోను వినయ విషయము
లోను, దేహశిక్ష విషయములోను జ్ఞానరూపకమై
నవనియెంచబడుచున్నవేగాని, శరీరేచ్ఛానిగ్రహ
విషయములో ఏమాత్రమును ఎన్నిక చేయదగినవి
కావు.

మీరు క్రీస్తుతోకూడ లేపబడినవారైతే పైనున్న 3
వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున
కూర్చుండియున్నాడు.। పైనున్న వాటిమీదనేగాని, 2
భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనకుడి; 3
ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తు
తోకూడ దేవునియందు దాచబడియున్నది.। మనకు 4
జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును
ఆయనతోకూడ మహిమయందు ప్రత్యక్షపరచబడు
దురు.
కావున భూమిమీదనున్న మీ అవయవములను, 5
అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను,
దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను[6] చంపి
వేయుడి.। వాటివలన దేవుని ఉగ్రత అవిధేయుల 6
మీదికి[7] వచ్చును.। పూర్వము వారి మధ్య జీవించి 7
నప్పుడు మీరును వీటిని అనుసరించి నడుచుకొంటిరి.।
ఇప్పుడైతే మీరు, కోపము, ఆగ్రహము, దుష్టత్వము, 8
దూషణ, మీనోట బూతులు అను వీటినన్నిటిని
విసర్జించుడి.। ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి; 9
ఏలయనగా ప్రాచీనస్వభావమును[8] దాని క్రియలతో 10
కూడ మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము
దానిని సృష్టించినవాని పోలికచొప్పున నూతన
పరచబడుచున్న నవీనస్వభావమును ధరించుకొని
యున్నారు.। ఇట్టివారిలో గ్రీసుదేశస్థుడని యూదుడని 11
భేదము లేదు; సున్నతి పొందుటయని సున్నతి పొందక

[1] మూలభాషలో—యుద్ధసన్నద్ధులై నిలుచుటను. [2] భూతములు. [3] మూలభాషలో—శరీరము. [4] అనేక ప్రాచీన ప్రతులలో—చూడని వాటినిగూర్చి అని పాఠాంతరము. [5] భూతములు. [6] లేక, లోభత్వమును. [7] మూలభాషలో—అవిధేయత కుమారులమీదికి. [8] మూలభాషలో—ప్రాచీన పురుషుని.

పోవుటయని భేదము లేదు; పరదేశియని సిథియను
డని[1] దాసుడని స్వతంత్రుడని లేదుగాని, క్రీస్తే సర్వ
మును అందరిలో ఉన్నవాడునై యున్నాడు.
12 కాగా, దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధు
లును ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల
మనస్సును, దయాళుత్వమును, వినయమును,
సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి.।
13 ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనిన
యెడల ఒకని నొకడు సహించుచు ఒకని నొకడు
క్షమించుడి, ప్రభువు[2] మిమ్మును క్షమించినలాగున
14 మీరును క్షమించుడి.। వీటన్నిటిపైన పరిపూర్ణతకు
15 అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి.। క్రీస్తు అను
గ్రహించు సమాధానము మీ హృదయములలో
ఏలుచుండ నియ్యుడి; ఇందుకొరకే మీరొక్క శరీర
ముగా పిలువబడితిరి; మరియు కృతజ్ఞులై యుండుడి.।
16 సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన
పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి
చెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో
దేవునిగూర్చి గానముచేయుచు, సమస్తవిధములైన
జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా
17 నివసింపనియ్యుడి.। మరియు మాటచేత గాని
క్రియచేత గాని, మీరేమి చేసినను ప్రభువైన
యేసుద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తు
తులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరట
చేయుడి.

18 భార్యలారా, మీ భర్తలకు విధేయులై యుండుడి;
19 ఇది ప్రభువునుబట్టి యుక్తమైయున్నది.। భర్తలారా,
మీ భార్యలను ప్రేమించుడి, వారిని నిష్ఠురపెట్టకుడి.।
20 పిల్లలారా, అన్ని విషయములలో మీ తలిదండ్రుల
మాట వినుడి; ఇది ప్రభువునుబట్టి మెచ్చుకొనతగినది.।
21 తండ్రులారా, మీ పిల్లల మనస్సు క్రుంగకుండునట్లు
22 వారికి కోపము పుట్టింపకుడి.। దాసులారా, మనుష్యు
లను సంతోషపెట్టు వారైనట్టు కంటికి కనబడవలెనని
కాక, ప్రభువునకు భయపడుచు శుద్ధాంతఃకరణగల
వారై, శరీరమునుబట్టి మీ యజమానులైనవారికి అన్ని
23 విషయములలో విధేయులై యుండుడి.। ప్రభువువలన
24 స్వాస్థ్యమును ప్రతిఫలముగా పొందుదుమని యెరు
గుదురు గనుక, మీరేమి చేసినను అది మనుష్యుల
నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మనస్ఫూర్తిగా
చేయుడి, మీరు ప్రభువైన క్రీస్తునకు దాసులై
25 యున్నారు.। అన్యాయము చేసినవానికి తాను చేసిన
అన్యాయముకొలది మరల లభించును, పక్షపాత
ముండదు.

యజమానులారా, పరలోకములో మీకును యజ 4
మానుడున్నాడని యెరిగి, న్యాయమైనదియు ధర్మాను
సారమైనదియు మీ దాసులయెడల చేయుడి.

ప్రార్థనయందు నిలుకడగా ఉండి కృతజ్ఞతగలవారై 2
దానియందు మెలకువగా ఉండుడి. మరియు నేను 4
బంధకములలో ఉంచబడుటకు కారణమైన క్రీస్తు మర్మ
మునుగూర్చి నేను బోధింపవలసిన విధముగానే ఆ
మర్మమును వెల్లడిపరచునట్లు వాక్యము చెప్పుటకు
అనుకూలమైన సమయము దేవుడు దయచేయవ
లెనని[3] మాకొరకు ప్రార్థించుడి.। సమయము పోని 5
య్యక సద్వినియోగము చేసికొనుచు, సంఘమునకు
వెలుపటి వారియెడల జ్ఞానము కలిగి నడుచుకొనుడి.।
ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్యవలెనో 6
అది మీరు తెలిసికొనుటకై మీ సంభాషణ ఉప్పువేసి
నట్టు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితముగాను
ఉండనియ్యుడి.

ప్రియసహోదరుడును, ప్రభువునందు నమ్మకమైన 7
పరిచారకుడును, నా తోడి సేవకుడునైన తుకికు నన్ను
గూర్చిన సంగతులన్నియు మీకు తెలియజేయును.।
మీరు మా స్థితి తెలిసికొనునట్లును మీ హృదయము 8
లను అతడు ఆదరించునట్లును, అతనిని అతనితోకూడ 9
నమ్మకమైన ప్రియసహోదరుడైన ఒనేసిమును మీయొ
ద్దకు పంపుచున్నాను; ఇతడు మీ యొద్దనుండి వచ్చిన
వాడే; వీరిక్కడి సంగతులన్నియు మీకు తెలియ
జేతురు.

నాతోకూడ చెరలో ఉన్న అరిస్తార్కును, బర్నబాకు 10
సమీపజ్ఞాతియైన మార్కును మీకు వందనములు
చెప్పుచున్నారు; ఈ మార్కునుగూర్చి మీరు ఆజ్ఞలు
పొందితిరి, ఇతడు మీయొద్దకు వచ్చినయెడల ఇతని
చేర్చుకొనుడి.। మరియు యూస్తు అను యేసుకూడ 11
మీకు వందనములు చెప్పుచున్నాడు. వీరు సున్నతి
పొందినవారిలో చేరిన వారు, వీరుమాత్రమే దేవుని
రాజ్యము నిమిత్తము నా జతపనివారై యున్నారు,
వీరివలన నాకు ఆదరణ కలిగెను.। మీలో ఒకడును 12
క్రీస్తుయేసు దాసుడునైన ఎపఫ్రా మీకు వందనములు
చెప్పుచున్నాడు; మీరు సంపూర్ణులును, ప్రతి విషయ
ములో దేవుని చిత్తమునుగూర్చి సంపూర్ణాత్మ నిశ్చయ
తగలవారునై నిలుకడగా ఉండవలెనని యితడెల్లప్పు
డును మీకొరకు తన ప్రార్థనలలో పోరాడుచున్నాడు.।
ఇతడు మీకొరకును, లవొదికయవారి కొరకును, 13
హియెరాపొలివారికొరకును బహు ప్రయాసపడు
చున్నాడని యితనినిగూర్చి సాక్ష్యమిచ్చుచున్నాను.।
లూకా అను ప్రియుడైన వైద్యుడును, దేమాయు మీకు 14

[1] అనాగరికమైన ఒక జనము. [2] అనేక ప్రాచీన ప్రతులలో—క్రీస్తు; అని పాఠాంతరము.
[3] మూలభాషలో—వాక్యమునకు ప్రవేశద్వారము తెరువవలెనని.

15 వందనములు చెప్పుచున్నారు.। లవొదికయలో ఉన్న
సహోదరులకును, నుంఫాకును, వారి యింట ఉన్న
16 సంఘమునకును వందనములు చెప్పుడి.। ఈ పత్రిక
మీరు చదివించుకొనిన తరువాత లవొదికయ వారి
సంఘములోను చదివించుడి; లవొదికయకు వ్రాసి
17 పంపిన పత్రికను మీరును చదివించుకొనుడి.। మరియు
-ప్రభువునందు నీకు అప్పగింపబడిన పరిచర్యను
నెరవేర్చుటకు దానిగూర్చి జాగ్రత్తపడుమని అర్ఖిప్పుతో
చెప్పుడి.
పౌలను నేను స్వహస్తముతో నా వందనములు 18
వ్రాయుచున్నాను; నా బంధకములను జ్ఞాపకము
చేసికొనుడి. కృప మీకు తోడైయుండును గాక.

---

అపొస్తలుడైన పౌలు

# థెస్సలొనీకయులకు వ్రాసిన మొదటి పత్రిక

1 తండ్రియైన దేవునియందును ప్రభువైన యేసు
క్రీస్తునందును ఉన్న థెస్సలొనీకయుల సంఘమునకు
పౌలును, సిల్వానును, తిమోతియును శుభమని
చెప్పి వ్రాయునది. కృపయు సమాధానమును మీకు
కలుగును గాక.
2 విశ్వాసముతోకూడిన మీ పనిని, ప్రేమతోకూడిన
3 మీ ప్రయాసమును, మన ప్రభువైన యేసుక్రీస్తునందలి
నిరీక్షణతోకూడిన మీ ఓర్పును, మేము మన తండ్రి
యైనదేవుని యెదుట మానక జ్ఞాపకము చేసికొనుచు,
మా ప్రార్థనలయందు మీ విషయమై విజ్ఞాపనము
చేయుచు, మీ అందరి నిమిత్తము ఎల్లప్పుడును దేవు
4 నికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము.। ఏలయ
5 నగా దేవునివలన ప్రేమింపబడిన సహోదరులారా,
మీరు ఏర్పరచబడిన సంగతి, అనగా మా సువార్త,
మాటతో మాత్రముగాక శక్తితోను, పరిశుద్ధాత్మతోను,
సంపూర్ణ నిశ్చయతతోను మీయొద్దకు వచ్చియున్న
సంగతి మాకు తెలియును. మీ నిమిత్తము మేము
మీయెడల ఎట్టివారమై యుంటిమో మీరెరుగుదురు.।
6 పరిశుద్ధాత్మవలన కలుగు ఆనందముతో గొప్ప ఉప
ద్రవమందు మీరు వాక్యము నంగీకరించి, మమ్మును
7 ప్రభువును పోలి నడుచుకొనినవారైతిరి.। కాబట్టి
8 మాసిదోనియలోను అకయలోను విశ్వాసులందరికిని
మాదిరియైతిరి; ఎందుకనగా మీయొద్దనుండి ప్రభువు
వాక్యము మాసి దోనియలోను అకయలోను మ్రోగెను;
అక్కడమాత్రమే గాక ప్రతి స్థలమందును దేవుని
యెడలనున్న మీ విశ్వాసము వెల్లడాయెను గనుక,
మేమేమియు చెప్పవలసిన అవశ్యములేదు.। మీయొద్ద 9
మాకెట్టి ప్రవేశము కలిగెనో, అక్కడి జనులు మమ్మును 10
గూర్చి తెలియజెప్పుచున్నారు. మరియు మీరు విగ్రహ
ములను విడిచిపెట్టి, జీవముగలవాడును సత్యవంతు
డునగు దేవునికి దాసులగుటకును, దేవుడు మృతులలో
నుండి లేపిన యేసు, అనగా రాబోవు ఉగ్రతనుండి
మనలను తప్పించుచున్న ఆయన కుమారుడైన యేసు,
పరలోకమునుండి వచ్చునని యెదురు చూచుటకును,
మీరేలాగు దేవుని వైపునకు తిరిగితిరో ఆ సంగతి వారే
తెలియజేయుచున్నారు.
సహోదరులారా, మీయొద్ద మా ప్రవేశము వ్యర్థము 2
కాలేదు గాని। మీరెరిగినట్టే మేము ఫిలిప్పీలో ముందు 2
శ్రమపడి అవమానముపొంది, యెంతో పోరాటముతో
దేవుని సువార్తను మీకు బోధించుటకై మన దేవుని
యందు ధైర్యము తెచ్చుకొంటిమని మీకు తెలి
యును.। ఏలయనగా మా బోధ కపటమైనది కాదు, 3
అపవిత్రమైనది కాదు, మోసయుక్తమైనది కాదుగాని।
సువార్తను మాకు అప్పగించుటకు యోగ్యులమని 4
దేవునివలన ఎంచబడినవారమై, మనుష్యులను
సంతోషపెట్టువారము కాక మన హృదయములను
పరీక్షించు దేవునినే సంతోషపెట్టువారమై బోధించు
చున్నాము.। మీరెరిగియున్నట్టు మేము ఇచ్చకపు 5
మాటలనైనను, ధనాపేక్షను[1] కప్పిపెట్టు వేషము
నైనను ఎన్నడును వినియోగింపలేదు; ఇందుకు

[1] లేక, లోభత్వమును.